ECHOES INDIA

శ్రీ రామచంద్ర మిషన్ ®

సెప్టెంబర్ 2014 సంపుటి 7, సంచిక 5

# మణపక్కం సమాచారం

## జూలై 2014



**శుక్రవారం, 4 జూలై: ద్వారక భవన సముదాయ సందర్శన:** ఒక వారంపైగా సోదరులు కమలేష్ జ్వరంతో ఉండడంతో మాస్టర్‌గారు అతన్ని చూసి పరామర్శించడానికి వెళ్ళాలని నిశ్చయించారు. ఆశ్రమానికి వెనుక వైపు కొద్ది దూరంలో ఉన్న ఆ భవన సముదాయానికి మాస్టర్‌గారు తమ గోల్ఫ్‌కార్ట్‌లో వెళ్ళారు. అలా నెమ్మదిగా వెళ్తూ, చాలా చోట్ల ఆగుతూ, ఆయన అభ్యాసీల శుభాకాంక్షలకు, ప్రశ్నలకు, కష్టనష్టాలకు స్పందిస్తూ ఆయన ద్వారక భవన సముదాయానికి వెళ్ళారు.

మాస్టర్‌గారు లిఫ్ట్‌లోంచి బయటకు వస్తుండగానే, సోదరులు కమలేష్ వచ్చి ఆయనకు స్వాగతం పలికారు. మాస్టర్‌గారు, కమలేష్ గారి ఇంట్లో ఉన్న ఫోటోలను, ముఖ్యంగా బాబూజీగారి ఫోటోలను చూసి ఎంతో ఆనందించారు. అక్కడ ఒక బుద్ధుని విగ్రహం కృష్ణుని పోలి ఉంది; మాస్టర్‌గారికి, అది బుద్ధ కృష్ణుని విగ్రహం అని తెలియజేసారు. ఆయన కాసేపు అక్కడ హాల్‌లో కొందరు అభ్యాసీలు వారి చుట్టూ కూర్చుని ఉన్నప్పుడు, "ఒక పువ్వు చుట్టూ తేనెటీగలు ఉన్నట్లు, అభ్యాసీలు ఎప్పుడూ నా చుట్టూ ఉంటారు" అని చమత్కరించారు. ఆ తరువాత జరిగిన సంభాషణలో, ఆయన తమ యూరోప్ దేశాల పర్యటనల్లో జరిగిన విషయాలను జ్ఞప్తి చేసుకొంటూ అందరికీ వివరించారు. అలా వివరిస్తూ, ఒక సారి కారులో ఒక చోటికి వెళ్ళడానికి బయలుదేరారు, కానీ ఒక అభ్యాసి ఒక సామానును మరచిపోయాడు, ఆ తరువాత ఇంకో రెండు సంఘటనలు జరిగి ఆ ప్రయాణం ఆరంభ మవకుండా అడ్డుపడ్డాయి. దాంతో, ఆయన అప్పటికప్పుడు ఆ ప్రయాణాన్ని రద్దు చేసుకొన్నారు. ఆ తరువాత, దీని ఫలితంగా, ఒక దాని తర్వాత ఒకటిగా చాలా మంచి విషయాలు జరిగాయి. వారి జీవితంలో జరిగిన ఇలాంటి ఉదాహరణ సంఘటనల నుండి మనం ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు.

ఆ భవన సముదాయంలో ఉన్న అన్ని ఇళ్ళలో అభ్యాసీలే ఉండడంతో, మాస్టర్‌గారు కమలేష్ గారి ఇంటి నుండి బయలుదేరి, అక్కడ ఉన్న అన్ని ఇళ్ళకు వెళ్ళారు. ప్రతి ఇంట్లోనూ ఆయన కాసేపు గడిపి, తరువాతి ఇంటికి వెళ్ళారు. ప్రతి ఒక్క గృహంలోను అభ్యాసీలు, మాస్టర్‌గారిని ప్రతి సారీ ఎంతో ప్రేమతో, ఆదరాభిమానాలతో స్వాగతించారు. ఈ మధ్యకాలంలో మాస్టర్‌గారు చాలా చిరాకుగా ఉంటూ – "నన్ను ఒకే చోట చాలా సమయం నుండి కట్టి పడేసినట్లు ఉంది" అని అనే వారు. ఈ విధంగా బయటికి రావడం వల్ల ఆయన తిరిగి కాటేజ్‌కి వెళ్ళినప్పుడు బాగా అలసి పోయి విశ్రాంతి తీసుకోవాల్సిన అవసరం ఏర్పడినప్పటికీ, ఇలా బయటకు వెళ్ళి అందరినీ కలవడం అన్నది ఆయన చాలాకాలంగా ఎదురుచూసిన ఒక మార్పు. బయటకు రావడానికి, ప్రయాణాలు చేయడానికి మాస్టర్‌గారికున్న తీవ్ర ఆకాంక్ష గురించి అనుకొన్నప్పుడు, "మనస్సు తయారుగా ఉన్నా, శరీరం సహకరించడం లేదు" అన్నది కాటేజ్‌లో చాలాసార్లు అనుకొనే విషయం.



**ఆదివారం, 6 జూలై:** పియానో: ఉదయం బ్రేక్‌ఫాస్ట్, న్యూస్‌పేపర్ చదవడం అయిన తరువాత, మాస్టర్‌గారు కాటేజ్ బయటకు వచ్చి కాసేపు ఎండలో కూర్చున్నారు. పియానో వాయిద్యాన్ని వినిపించే ఒక సోదరుడి వాద్య సంగీతాన్ని వినాలని ఆయన కోరారు.



హాల్‌లో కూర్చుని ఆ సోదరుడు వాయించిన సంగీతాన్ని ఎంతో ఆసక్తితో వింటూ ఆయన చాలా ఆనందించారు. ఆ తరువాత, ఒమేగా స్కూల్‌లో చదువుకొంటున్న ఒక అమ్మాయి పియానో వాయించింది. మన అభ్యాసీలు అంత బాగా పియానో వాయించడం మాస్టర్‌గారికి ఎంతో సంతోషాన్ని కలుగజేసింది. ఆయన, "నేను ఒక పియానో కొనాలని ఎప్పటినుండో అనుకొంటున్నాను కానీ అది జరగలేదు. ఇక్కడ ఒక పియానో ఉంటే ఎంతో బాగుంటుంది." అని అన్నారు. దాంతో చాలా మంది అభ్యాసీలు ముందుకు వచ్చి తమ సూచనలను, అభిప్రాయాలను ఇవ్వగా, కొద్ది రోజుల్లోనే ఒక పియానో వాద్యం కొనుగోలు అయ్యి కాటేజ్‌లోకి వచ్చింది. మాస్టర్‌గారు దాన్ని చూసినప్పుడు ఆయన ముఖంలో సంతోషం కనిపించింది. ఒక అభ్యాసి దానిపై సంగీతాన్ని వినిపించగా, మాస్టర్‌గారు కొన్ని స్వరాలను పలికించారు. ఆ పియానోను ఎక్కడ ఉంచాలో వివరించి, దాన్ని సరిగ్గా కప్పి ఉంచాలని, జాగ్రత్తగా పరిరక్షించాలని విశదంగా నిర్దేశించారు. అభ్యాసీలు వారికి ఎప్పుడు కావాలంటే అప్పుడు వచ్చి పియానోను వాయించవచ్చని ఆయన అందరికీ చెప్పారు. తరువాతి రోజుల్లో చాలా మంది అభ్యాసీలు వచ్చి పియానోను వాయించగా మాస్టర్‌గారు విన్నారు.

**శనివారం, 12 జూలై:** గురు పౌర్ణిమ: ప్రసాదాన్ని నివేదించిన తరువాత, తమ కోసం వేచి ఉన్న చాలా మంది అభ్యాసీలను కలవడానికి మాస్టర్‌గారు తయారయ్యారు. మొదట్లో ఒక క్రమ పద్ధతిలో అందరూ వస్తూ ఉండగా ఆయన అందరినీ ఆశీర్వదించారు. మాస్టర్‌గారి పాదాలను స్పర్శించవద్దని ఎన్నో సార్లు విజ్ఞప్తి చేస్తూ ప్రకటించినప్పటికీ అభ్యాసీలు వారి పాదస్పర్శ చేశారు. మాస్టర్‌గారు అలసి పోయి, తాను సత్సంగ్ నిర్వహించాలని అభ్యాసీలు అనుకొంటే ఇక అలా వచ్చి తనను కలవడం ఆపాలని అన్నప్పటికీ, అందరూ ముందుకు వస్తూనే ఉన్నారు. ఇదంతా ముగిసేప్పటికి మాస్టర్‌గారు 500 మందికిపైగా అభ్యాసీలను కలిసారు. ఆ తరువాత ఆయన మెడిటేషన్ హాల్‌కి వెళ్ళి దాదాపు 50 నిమిషాలపాటు సత్సంగ్ నిర్వహించారు. మాస్టర్ తమ కాటేజీకి వెళ్ళిపోగా, మెడిటేషన్ హాల్‌లో భజనలు కొనసాగాయి.

**బుధవారం, 16 జూలై:** మాస్టర్‌గారి అనారోగ్యం: ఈ వారం మొదటినుండీ మాస్టర్‌గారి ఆరోగ్యం క్షీణిస్తూ వచ్చింది. ఎంతకీ తగ్గని దగ్గుతోబాటు, ఇన్ఫెక్షన్ కూడా సోకడంతో, కాటేజ్‌లోకి ప్రవేశాన్ని నియంత్రించారు. రెండు రోజుల తరువాత వారి ఆరోగ్య స్థితి మెరుగు పడి ఆయన మళ్ళీ అందరితో మాట్లాడడం ప్రారంభించారు.

**ఆదివారం, 20 జూలై:** సోదరులు కమలేష్ గారు సత్సంగ్ నిర్వహించి, ఆ తరువాత మాస్టర్‌గారి ఆరోగ్య స్థితి గురించి తెలిపారు. బి ఎం ఎ, చెన్నైకి రాకుండా అభ్యాసీలందరూ తిరుపూర్‌లో జరగబోతున్న భండారాకు వెళ్ళాలని ప్రోత్సహిస్తూ ఒక సూచన సహజ సందేశ్‌గా పంపబడింది.

**మంగళవారం, 22 జూలై:** జ్యోతిశ్శాస్త్రానుసారం మాస్టర్‌గారి జన్మదినం: హిందూ పంచాగం ప్రకారం ఈ రోజు మాస్టర్‌గారి జన్మదినం. కానీ మళ్ళీ జ్వరంగా ఉండడంతో, అభ్యాసీలను కలవడానికి, చివరకు మంచం మీద లేచి కూర్చునే స్థితి కూడా ఆయనకు లేదు. సొదరులు కమలేష్ గారు తొమ్మిది గంటల సత్సంగ్ నిర్వహించారు; ఆ తరువాత సో॥ ఎ పి దుర్రై గారు వ్రాసిన 'లెటర్స్ టు మై క్రిస్టియన్ ఫామిలీ' అన్న పుస్తకం ఆవిష్కరించబడింది.





# భారత దేశపు వివిధ కేంద్రాలలో ప్రియతమ గురుదేవుల జన్మదినోత్సవాలు

తిరుపూర్‌కి వెళ్ళి భండారాలో పాలు పంచుకోలేక పోయిన అభ్యాసీలకోసం దేశం అంతటా ఉన్న వివిధ కేంద్రాలలో మన ప్రియ గురుదేవుల ఎనభైఎనిమిదవ జన్మదినోత్సం జరపబడింది. సత్సంగాలు, భజనలు, చిన్నపిల్లలు వేసిన నాటకాలు, ప్రదర్శనలు, అభ్యాసీల ప్రసంగాలతో దేశవ ంతటా ఉన్న కేంద్రాలలో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

వడోదర, భిల్వారా, కొల్‌కత్త, ఖరగ్‌పూర్, జోధ్‌పూర్, శ్రీ గంగానగర్, నవసారి, వల్సాడ్, గుల్బర్గ, ఆనంద్ లాంటి ప్రదేశాలలోంచి వచ్చిన నివేదికలు అక్కడి అభ్యాసీలు దివ్య కృపను, దివ్య ఆశీర్వాదాలను ఆ సత్సంగ్ సమూహాలలో అనుభూతి చెందారని వివరించాయి.


భిల్వారా


వల్సాడ్



అలహాబాద్


సహ్రాన్‌పూర్



ఘటంపూర్


గుల్బర్గ


లక్నో


ఖరగ్‌పూర్

## భారతదేశం లోని వివిధ కేంద్రాలలో మాస్టార్‌గారి జన్మదిన వేడుకలు ...



జోధ్‌పూర్



శ్రీ గంగానగర్



శ్రీనగర్

### మాస్టర్‌గారి జన్మదిన వేడుకల్లో చిన్న పిల్లల భాగస్వామ్యం

పిల్లలు మన కుటుంబాల్లో భాగస్వాములు. సహజ మార్గ కుటుంబంలో వాళ్ళు ఎదిగేకొద్దీ ఆశ్రమ కార్యక్రమాల్లో పాల్గొనడం నేర్చుకుంటారు. తద్వారా మాస్టర్‌గారు నేర్పించిన విలువలని, గుణాలని సున్నితంగా గ్రహిస్తారు. నృత్య, గాన ప్రదర్శనల ద్వారా ప్రేమని వ్యక్తపరచడం నేర్చుకుంటారు. ఇలాంటి సమావేశాల్లో పిల్లలు ఉల్లసంగా అందరిలో ప్రేమని, ఆనందాన్ని కలుగజేస్తారు.



కోల్‌కత్తా



వల్సడ్




వడోదరా




గుల్బర్గా



లక్నో

> " నా దగ్గర ఉన్నది స్వీకరించాడానికి ఎవరైతే సంసిద్ధంగా ఉంటారో, వారికి నా సర్వస్వాన్నీ ధారాదత్తం చేయడానికి నేను సిధంగా ఉన్నను. తమ పాత్రని అంచు వరకు నింపుకోవడానికి వచ్చిన వాళ్ళు నాకు ఇంతవరకూ తారసపడలేదు. తరచూ నేను అభ్యాసీలని నన్ను నిలువునా దోచుకోమని చెప్పాను, ప్రతిగా తమ దగ్గర ఉన్నది నాకిమ్మని చెప్పాను. పరస్పరం ఇచ్చిపుచ్చుకోవడం దోపిడీ కాదు"
>
> *బాబూజీ మహారాజ్*






## సంయుక్త కార్యదర్శి గారి హుబ్లీ, కర్ణాటక పర్యటన వివరాలు

మిషన్ సంయుక్త కార్యదర్శి శ్రీ ఏ. పి. దొరై గారు ఆగష్టు నెల 8 – 10 వరకూ హుబ్లీ లో పర్యటించారు.

8వ తారిఖు ఉదయం, పట్టణానికి 12 కిలోమీటర్ల దూరంలో నూతన ఆశ్రమ స్థలాన్ని చూశారు. మధ్యహ్నం ఈ ప్రాజెక్ట్ ని నిర్వహిస్తున్న అభ్యాసీలతో చర్చించి స్థలం యొక్క అభివృద్ధికి సూచనలు చేశారు. ఇంటి స్థలం కొన్న అభ్యాసీలందరిని వీలైనంత తొందరగా ఇళ్ళు కట్టుకోవాలని సూచించారు. ఇంత దూరంలో కాలనీ లేకుండా ఆశ్రమం కట్టడం వలన ప్రయోజనం ఉండదని చెప్పారు. అభ్యాసీలు ఇక్కడికి వచ్చి ధ్యానం చేసుకోవడానికి తాత్కాలికంగా ఒక షెడ్ నిర్మించాలని ప్రతిపాదించారు.

సాయంత్రం సో॥ గీతా రష్మి గారి ఇంట్లో జరిగిన హోమ్ గేదరింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడికి వచ్చిన వారికి సహజ మార్గ మౌలికాంశాలని వివరించారు.

9వ తారీఖు, ధార్వడ్ లోని కర్ణాటకా విశ్వవిద్యాలయంలో జరిగిన సదస్సులో ప్రసంగించారు. సహజ మార్గ తత్వాన్ని విద్యార్థులకి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకి సరళమైన జీవితం యొక్క ఆవశ్యకతని వివరిస్తూ, ప్రలోభాలు మనల్ని తప్పు దోవ పాట్టిస్తాయని చెబుతూ తమ జీవితంలో కలిగిన కొన్ని అనుభవాలని వివరించారు. ఆధ్యాత్మిక సాధనవలన వచ్చే అంతః చైతన్యం, ఆత్మ గౌరవం గురించి గట్టిగా వివిరించారు.

హుబ్లీ కి 48 కిలోమీటర్ల దూరంలో ఉన్న మున్డ్గోడ్ పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో డా॥ గజేంద్ర సింగ్ గారు (జోనల్ ఇన్‌చార్జ్ ఉత్తర కర్ణాటకా లో) ఒపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 150 మంది ఉన్నత విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. తమ ప్రసంగంలో వారు ధ్యానం యొక్క పాత్ర, నిజమైన ప్రేమ, నిజమైన ఆనందం మరియు అంతః మార్గదర్శకం యొక్క ఆవశ్యకత గురించి వివరించారు.

సాయంత్రం సో॥ గీతా కామత్ గారి ఇంట్లో జరిగిన చర్చా కార్యక్రమంలో సో॥ దొరై గారు సరైన పద్ధతిలో చేయవలసిన సాధన, అభ్యాసీలలో సోదరభావం యొక్క ప్రాముఖ్యత వివరించారు.

ఆదివారం సత్సంగం తరువాత, సో॥ దొరై గారు సూచించిన కొన్ని అంశాలమీద అభ్యాసీలకోసం ఒక సామూహిక చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చించిన కొన్ని అంశాలు

1. మన ఉద్యోగ, దైనందిన జీవితాల్లో ఇతరులని సహజ మార్గం వైపు ఆకర్షించడం

2. క్రొత్తగా నిర్మించిన ఆశ్రమాన్ని ఏలా వినియోగించుకోవాలి

3. ఆధ్యాత్మిక – ఐహిక జీవితాల మధ్య అంతరం కృత్రిమమైనది

మధ్యహ్నం భోజనం తరువాత అభ్యాసీలతో ప్రశ్నోత్తర కార్యక్రమం జరిగింది. సాయంత్రం 4:30 కి జరిగిన సత్సంగంతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అభ్యాసీలందరూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. వారి పర్యటనతో అందరూ ఎంతో లాభపడ్డారు.

## యూ – కనెక్ట్ కార్యక్రమం – భోపాల్

యూ – కనెక్ట్ కళాశాల విద్యార్థులని ఉద్దేశించి మొదలు పెట్టిన కార్యక్రమం. మధ్య ప్రదేశ్ లో ఇండోర్, భోపాల్ కేంద్రాలలో మొదలైన ఈ కార్యక్రమం క్రమంగా ఇతర కేంద్రాలకి వ్యాప్తి చెందుతోంది.

ఇండోర్ కేంద్రంలో పరిశోధనాత్మకంగా 8 వారాల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక కళాశాలవారు సెప్టెంబర్ నుండి ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టడానికి సమ్మతించారు.

ఇండోర్ నుండి శిక్షణ పొందిన వాలంటీర్లు జులై 13 న భోపాల్ కేంద్రం వాలంటీర్ల కోసం ఒక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వారు తమ అనుభవాలని, వారు నేర్చుకున్న విషయాలని పంచుకున్నారు.

వాలంటీర్లతో పాటుగా, చుట్టుప్రక్కల కేంద్రాలైన విదిష, మన్దిదీప్, రైసెన్, శెహోరె మరియూ నార్సింగ్ ఘడ్ నుండి వచ్చిన 63 మంది అభ్యాసీలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు, జోనల్ కో–ఆర్డినేటర్ యామిని కర్మాకర్ తమ బృంద సభ్యులైన రాజేష్ రపేర్కర్, నిర్మల దగ్డే, రమాకాంత్ అగర్వాల్ తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో ముచ్చటించి యూ–కనెక్ట్ కార్యక్రమం గురించి వివరించారు.

తరువాత జరిగిన రెండు కార్యక్రమాల్లో బృంద సభ్యులు, వివిధ కేంద్రాల వారిని కళాశాలలు, విశ్వవిద్యాలయాలకి వెళ్ళే ముందు పరిశోధనాత్మకంగా ఈ కార్యక్రమాన్ని తమ కేంద్రాలలో నిర్వహించాడానికి ఉత్తేజ పరిచారు. విద్యార్థులకి స్వయం శిక్షణ పాఠ్యాంశంగా కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో మరియూ ఇతర శిక్షణా సంస్థల్లో ప్రవేశపెట్టడడం గురించి చర్చించారు.

సెంటర్ ఇన్–చార్జ్ పంకజ్ మాథుర్ కార్యక్రమాన్ని ముగిస్తూ తమ బృందం తొందరలో ఈ కార్యక్రమాన్ని చేపడుతుందని భరోసా ఇచ్చారు.

## యువజన కార్యక్రమాలు

### యువతని చైతన్య పరచడం – ఇండోర్



హార్ట్ స్పీక్స్ అనే కార్యక్రమాన్ని, యువకుల కోసం ఇండోర్ కేంద్రం లో నిర్వహించారు. దగ్గరలోని దేవాస్ కేంద్రం సెంటర్ ఇన్ చార్జి, ప్రశిక్షకులు, వృత్తిరీత్యా వైద్యులు అయిన వికాస్ షిఉర్కర్ తమ జీవితంలో జరిగిన అనుభవాల్ని పంచుకున్నారు.

ఈ కార్యక్రమాన్ని చర్చా – ప్రశ్నోత్తర కార్యక్రమంగా రూపొందించారు. రాజేష్ రపేర్కర్ సో॥ వికాస్ తో ముచ్చటించారు. వారి జీవితం లోని వివిధ సందర్భాల మీద, మాస్టర్ గారితో వారి అనుభవాలు, యువ అభ్యాసీగా ఉన్నప్పుడు వారు ఎదుర్కొన్న సమస్యలు, ప్రభుత్వ ఉద్యోగిగా – అవినీతి ఒక ఆచారంగా ఉన్న సందర్భం వంటి వివిధ అంశాలమీద ప్రశ్నించారు. సో॥ వికాస్ తమ అనుభవాలని, అనుభూతులని, సహజ మార్గం తనకు ఎలా సహాయపడింది అని వివరించారు. వారు చెప్పిన ఒక మంచి సందేశం – మనం ఎదిగే కొద్దీ మనలో  ఇతరుల పట్ల, ఇతర విషయాల పట్ల క్షమా గుణం మాస్టర్ గారి కృప వల్ల పెరుగుతుందని చెప్పారు. నమ్మకం, మాస్టర్ గారి పట్ల ప్రేమ, సేవ గురించి మాట్లాడారు.

90 నిమిషాల పాటు జరిగిన ఈ ప్రశ్నోత్తర కార్యక్రమం తరువాత కొందరు యువ అభ్యాసీలు సాధనకు చెందిన అంశాలమీద ప్రశ్నలు అడిగారు.

ఆధ్యాత్మిక సాధనలో యువకులు తమ దైనందిన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలని పెద్దల అనుభవాలనుండి నేర్చుకోవడానికి ఈ కార్యక్రమం ఉద్దేశించబడింది. సహజ మార్గాన్ని యువకులు తమ ఉద్యోగ/శిక్షణా కేంద్రాలకి తీసుకువెళ్ళడానికి ఈ కార్యక్రమం సహాయపడింది.

యువ అభ్యాసీ నిమేష్ పలివల్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సో॥ అవినాష్ ముగింపు ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమం లో 40 కి పైగా యువ అభ్యాసీలు పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాన్ని ప్రతి నెలా నిర్వహించాలని నిశ్చయించారు.

### మణప్పక్కం, తమిళనాడు

ఆగస్ట్ 3, మణప్పక్కం: చెన్నై మరియు విదేశాలనుండి వచ్చిన 50 మంది యువ అభ్యాసీల కోసం ఒక కార్యక్రమం నిర్వహించారు.

సెప్టెంబర్ 25, 2012 లో వెలువడిన విస్పర్ సందేశాన్ని చదవడంతో ఈ కార్యక్రమం మొదలు పెట్టారు. ఇందులో పాల్గొన్న అందరికీ ఒక విలువ(సద్గుణం)ని వ్రాసిన అట్టముక్కని ఇచ్చారు. అనంతరం జరిగిన పరిచయ కార్యక్రమం లో అందరినీ తమని తాము పరిచయం చేసుకుని, అందరూ గుర్తించుకోవడానికి వీలుగా – తమకిచ్చిన అట్టముక్క మీద వ్రాయబడ్డ విలువని అందరికీ వినపడేలా గట్టిగా చదవమన్నారు. సహజ మార్గం లో చేరాక వారు అనుభూతి చెందిన ప్రత్యేకమైన విషయాల్ని అందరితో పంచుకున్నారు. అందరినీ సహజ మార్గ దశ నియమాల్ని గుర్తు తెచ్చుకోని, నియమాల్ని సాధ్యమైనంతవరకూ ఉన్నది ఉన్నట్టుగా చెప్పమన్నారు.

నియమానికి సంబంధించిన గుణాల్ని కనుక్కోవడం 'Find the Maxim Family' ఆట యొక్క ఉద్దేశం. ఇందులో పాల్గొన్న వారు తమకి వచ్చిన సద్గుణం ఏ నియమము లోనిదో కనుక్కోని, అదే నియమానికి సంబంధించిన తమ జట్టు సభ్యులందరినీ గుర్తించాలి.

భావ ప్రకటనా పద్ధతి (Way of Expressing) అనే అంశం మీద చర్చించారు. క్రొత్త వారిని సహజ మార్గ పద్ధతికి పరిచయం చేసేటప్పుడు అవసరమైన, ముఖ్యమైన విషయాలని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారందరూ ఆత్మావలోకనం చేసుకుని జట్టు సభ్యులతో తమ ఆలోచనలు పంచుకోవడానికి తగినంత సమయం ఇచ్చారు.

లక్ష్యం మీద దృష్టి నిలపడాన్ని డార్ట్ ఆట ద్వారా తెలియజేసారు, ఈ ఆటని అందరూ ఆస్వాదించారు. అల్పాహారం తరువాత, నిజమైన క్రమశిక్షణ అలవరచుకోవడానికి ఐదు చిట్కాలు, హోవర్డ్ మార్టిన్ గారి ఎంగేజింగ్ ది హార్ట్స్ ఇంటలిజెన్స్ అనే రెండు వీడియోలు ప్రదర్శించారు.

కార్యక్రమం చివరిలో, పాల్గొన్నవారు చెప్పిన సూచనలూ, సలహాలూ నమోదుచేసుకున్నారు.



# విలువలతో కూడిన విద్య

మిషన్‌లోని వివిధ కేంద్రాలలో 2000 సంవత్సరం నుండి దశాబ్దం పాటు అమలు చేయబడ్డ VBSE (విలువల ఆధారిత విద్య) గురించి మనందరికీ తెలుసు. అప్పట్లో దేశవ్యాప్తంగా 100 కు పైగా పాఠశాలలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి, 10,000 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. మాస్టర్ ఈ కార్యక్రమాన్ని సమీక్షించి, మెరుగు పరచమని అన్నారు.

మునుపటి అనుభవంతో, గతంలో స్కూల్స్ నుండి అందిన సూచనల ఆధారంగా, VBSE జట్టు కొన్ని మార్పులు చేశారు. ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని విలువలతో కూడిన విద్య గా (Values Education ) వ్యవహరిస్తూ, 8–12 తరగతుల పిల్లలకోసం ప్రతిపాదించారు. 20 సెషన్స్ ఉన్న ఈ కార్యక్రమాన్ని నిజాయితీ, వినయం, ధైర్యం, బాధ్యత, ప్రేమ, స్వేచ్ఛ అనే ఆరు ముఖ్య విషయాలతో కూడినదై రూపొందించబడింది. స్కూళ్ళలోని ఇతర పాఠ్యాంశాలలాగానే ఈ సెషన్స్‌కి కూడా నిర్దిష్ట సమయాన్ని కేటాయిస్తారు, అభ్యాసీ వాలంటీర్లు ఈ తరగతులను నిర్వహిస్తారు.

విద్యార్థులలో ఆసక్తిని పెంచడానికి, వారు క్లాస్‌లో నిమగ్నమవ్వడానికి; వాళ్ళని ఉత్తేజపరుస్తూ, పిల్లలతో కలసిపోయి బోధించాల్సిన అవసరాన్ని గుర్తించి – పరస్పర చర్చా విధానంలో బోధనా పద్ధతిని రూపొందించారు. ఇందులో వీడియోలు, కథలు, సాధనకై అభ్యాసాలు, ఆలోచనలను రేకెత్తించే అంశాలు ఉన్నాయి.

మే 2014 లో ప్రారంభమైన విద్యా సంవత్సరానికి, కొత్తగా ప్రారంభమైన 'విలువలతో కూడిన విద్య' కార్యక్రమాన్ని అమలు పరచడానికి 9 సెంటర్ల నుండి 15 స్కూల్స్ ముందుకు వచ్చాయి. రేవాలో రెండు స్కూళ్ళు, వడోదరాలో మూడు, హైదరాబాద్‌లో రెండు, తిరుచ్చిలో రెండు, ముంబయిలో ఒకటి, చెన్నైలో ఒకటి, ఢిల్లీలో రెండు, సూరత్‌లో ఒక స్కూల్ ఇంకా ఆనంద్‌లో ఒక స్కూల్ కార్యక్రమాలలో పాలు పంచుకోవడానికి సమ్మతించాయి.

ఈ 'విలువలతో కూడిన విద్య' కార్యక్రమాన్ని నిర్దేశిస్తున్న జట్టులో, రంజని బాలాజీ విషయ సంకలనం, శిక్షణ అంశాలకు, కాంతి పప్పు సెంటర్లతో సమన్వయ విభాగానికి, జ్యోతి చేరెడ్డి, పాఠ్యాంశాల IT రూపాంతరణకు పర్యవేక్షకులుగా ఉన్నారు; ఇంకా చాలా మంది కేంద్రస్థాయిలో సమన్వయ కార్యకర్తలు, వాలంటీర్లు ఈ జట్టులో ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని అమలు చేయడానికి రాబోయే విద్యా సంవత్సరానికి కొన్ని సెంటర్లను పాఠశాలలను ముందుగానే ఎంపిక చేశారు. ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని ఆసక్తి ఉన్న సెంటర్లు కాంతి పప్పు గారిని (vbe@shpt.in) సంప్రదించవచ్చు.

## వివిధ సెంటర్ల స్పందన

**వడోదరా:** పైలట్ ప్రాజెక్ట్ కావటం వల్ల, ONGCలోని బరోడా హైస్కూల్లో 8 వ తరగతిలో నాలుగు సెక్షన్స్‌కి, అల్కాపురిలోని బరోడా హైస్కూల్లో 9 వ తరగతిలో రెండు సెక్షన్స్‌కి విలువలతో కూడిన విద్య పాఠ్యాంశాలని ప్రారంభించారు. దీనికై 10 మంది వాలంటీర్లు మరియు 5 మంది సహాయక సిబ్బంది ఒక జట్టుగా పని చేశారు. తరగతుల్లో నిర్వహించవలసిన వివిధ అంశాల గురించి చర్చించడానికి వీరు ప్రతి వారం కలుస్తుంటారు. గోత్రిలోని తేజస్ విద్యాలయ స్కూల్ ఈ పాఠ్యాంశాలని ఆమోదించడమే కాక వారి సిబ్బంది వీటిని బోధించడానికి కూడా సిద్ధమయ్యారు. పాఠశాల పరిపాలనా సిబ్బంది ఇచ్చిన ప్రోత్సాహం మెచ్చుకోతగ్గది. విద్యార్థుల స్పందన సానుకూలంగా ఉండి, వారు కూడా బాగా ఆస్వాదిస్తున్నారు.

**ముంబయి:** మహరాష్ట్రలో నాగోథానేలోని బిల్లాబోంగ్ ఇంటర్నేషనల్ స్కూల్ మరియు JH అంబాని స్కూల్స్‌లో 8 వ తరగతికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం వాలంటీర్లు మరియు సహాయక సిబ్బంది మద్దతుతో నడుస్తోంది. రెండు స్కూల్స్ సిబ్బంది ఈ కార్యక్రమానికి బాగా మద్దతిచ్చారు, పిల్లలు వాలంటీర్లతో బాగా కలిసిపోవడాన్ని మెచ్చుకున్నారు. అందరినీ సంభ్రమాశ్చర్యాలకు లోనుచేస్తూ పిల్లలు బాగా కలిసిపోవడంతో పాటు, భోధిస్తున్న అంశాలను సులభంగా అర్థం చేసుకోగలిగారు. అంతేకాక మొదటి విలువ అయిన – 'నిజాయితీ'ని వాళ్ళు సులభంగా ఆకళింపు చేసుకున్నారు. క్లాస్‌లో వారు పరిశీలించిన అంశాలని, ఆలోచనల్నీ, ప్రతి సెషన్‌లోని అంశాల్నీ, ఉదాహరణల్నీ బాగా గుర్తించుకోవడానికై దినచర్య వ్రాసే అలవాటుని పరిచయం చేశారు. క్లాస్‌లో ఎప్పుడూ ఆహ్లాదకరమైన, సంతోషంతో నిండిన వాతావరణం ఉండేది. JH అంబాని మరాఠీ మాధ్యమ పాఠశాలలో విలువలతో కూడిన విద్యా కార్యక్రమాన్ని హిందీ లేదా మరాఠీ మాధ్యమంలో నిర్వహించమని, ప్రిన్సిపల్ గారు ఈ బృందాన్ని ఆహ్వానించారు.


Alakapuri


BHS, ONGC


Mumbai


Nagothane



## మన్నవరప్పాడు, సెల్లూరు గ్రామీణ ప్రాంతం

సెల్లూరు సెంటర్ అభ్యాసీలు మన్నవరప్పాడు గ్రామం (సెల్లూరు గ్రామీణ ప్రాంతం) వద్ద 33 ఎకరాలు స్థలాన్ని కొనుగోలు చేశారు. ఇందులో 5.85 ఎకరాల స్థలాన్ని ధ్యాన మందిరం తదితర వసతులకు కేటాయించి, మిగతా స్థలాన్ని 300 ప్లాట్స్‌కై కేటాయించారు.

ఆగష్టు 6 న మాస్టర్‌గారి అనుమతితో, ఆశీస్సులతో సెల్లారు CIC సోదరి ఉమా గంగాధర్ మన్నవరప్పాడులోని సులోచనా సదన్ వద్ద వంటగది మరియు భోజనశాల నిర్మాణానికై భూమి పూజ చేశారు. ఈ నిర్మాణానికి అంచనా వేసిన 20 లక్షలు, టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికై 4 లక్షల మొత్తాన్ని కేటాయించారు. భూమిపూజ తర్వాత నిర్వహించిన సత్సంగ్‌లో సెల్లూరు మరియు సమీప సెంటర్లైన కావలి, బుచ్చిరెడ్డిపాలెం, సిద్దిపురం, గూడూరు, వెంకటగిరి, నాయుడుపేట, పొదలకూరు సెంటర్ల నుండి వచ్చిన 200 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా CIC మాట్లాడుతూ – అభ్యాసీలు ముందుకు వచ్చి వాలంటీర్ వర్క్ చేసి నిర్మాణ కార్యాలను వీలైనంత త్వరగా పూర్తి అవ్వడానికి సహకరించాలని అభ్యర్థించారు.

## జోనల్ సమావేశం, హర్యానా

ఆగస్ట్ 17 న సోనిపత్ ఆశ్రమంలో జోనల్ (జోన్ – 21) సమావేశం జరిగింది. ZIC ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి జోన్‌లోని ప్రశిక్షకులను, కోఆర్డినేటర్స్‌ని, ఫెసిలిటేటర్స్‌ని, వాలంటీర్స్‌ని, CIC లనందరినీ ఆహ్వానించారు. వివిధ అంశాలను చర్చించే ఉద్దేశ్యంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జిఎల సత్య N మండల్ తమ ప్రజెంటేషన్‌లో, జోన్‌లోని వారితో ఎలా అనుసంధానమై ఉండాలి, మాస్టర్ మరియు కమలేష్ భాయ్‌తో ప్రత్యక్షంగా ఎలా సంభాషించాలి వంటి వివిధ ఆంశాలపై సూచనలు చేశారు. సంప్రదింపులకు, ఇతరులతో అనుసంధానానికి, సమాచారాన్ని పరస్పరం పంచుకోవడానికి మిషన్‌లో నిర్దేశించిన మార్గదర్శకాలకు క్రమశిక్షణతో నిబద్ధులమై ఉండవలసిన అవసరాన్ని వివరించారు. CIC, ప్రశిక్షకులు, వాలంటీర్లు సహజమార్గ సైనికులలాగా పనిచేయాలని, ఈ సమావేశంలో ZIC సూచించారు.



ప్రశిక్షకులు లేని సెంటర్లలో ఆదివారం, బుధవారం సత్సంగాలను ఎలా నిర్వహించాలి అన్న అంశంపై చర్చ జరిగింది. గత సంవత్సర కాలంగా సాధించిన పురోగతి, అభివృద్ధికై కొత్తగా అంకురార్పణ చేసిన అంశాలపై ప్రస్తుత పురోగతిని, CIC మరియు ప్రిఫెక్ట్ ఇన్‌చార్జ్‌లు అందరితో పంచుకున్నారు. జోనల్ కోఆర్డినేటర్స్ కూడా తమ ప్రాంతాలలో శిక్షణ, U–కనెక్ట్, క్రెస్ట్, విలువలతో కూడిన విద్య, వ్యాసరచన కార్యక్రమం, IT , అభ్యాసీ వివరాల నమోదు, వాలంటరీ సర్వీసెస్, ఎఖోస్, హిస్టరీ ప్రాజెక్ట్, అకౌంట్స్ మరియు ఇతర అంశాలపై జరిగిన అభివృద్ధిని అందరితో పంచుకున్నారు.

## ఉదయపూర్, రాజస్థాన్

ఆగస్ట్ 3 న ఉదయపూర్ సెంటర్లో, తిరుప్పూర్ బండారాలో తన ఉపన్యాసంలో సో॥ కమలేష్ సూచించినట్లు పాయింట్ A పై ధ్యానం, పాయింట్ B పై ప్రక్షాళన అంశాలపై ఒక అవగాహన వర్క్‌షాప్‌ని నిర్వహించారు. హాజరైన 34 మంది అభ్యాసీలకి, ఈ పద్ధతి గురించి మరియు ఆ పాయింట్స్ స్థాన నిర్ధారణ గురించి CIC వివరించారు. ప్రత్యేకమైన ఈ పద్ధతి గురించి అభ్యాసీలలో అవగాహనని పెంపొందించడం ఈ కార్యక్రమ ముఖ్యోద్ధేశ్యం. అభ్యాసీల ప్రశ్నల్ని నివృత్తి చేయడానికై వర్క్‌షాప్ చివరిలో ప్రశ్నోత్తర కార్యక్రమాన్ని నిర్వహించారు.



## వార్తాంశాలు

### మొదటి బుధవారపు సత్సంగం – ముత్తూర్ , తమిళనాడు


ముత్తూర్

తమిళనాడులోని కంగేయం సెంటర్ కు 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్న పట్టణం ముత్తూర్. ముత్తూర్ కు చెందిన ఆరుగురు అభ్యాసులు దూరాభారం వలన వ్యక్తిగతమైన సిట్టింగులు తీసుకోలేకపోతుండడంతో, జోనల్ –ఇన్–చార్జ్, సోదరులు టి.వి. విశ్వనాధ రావు గారి సలహా మేరకు, కంగేయం సెంటర్కు చెందిన ప్రిఫెక్ట్లు సిట్టింగులు ఇవ్వడం కోసం ముత్తూర్కు వెళ్ళడం ప్రారంభించారు.

అభ్యాసుల సంఖ్య ముప్పైకి పెరగడంతో , వారం మధ్యలో కూడా సత్సంగ్ జరుపుకోవాలని జోనల్ –ఇన్ –చార్జ్ సూచించారు. జూన్ పదకొండవ తారీఖున మొదటి బుధవారపు సత్సంగము, హోం గేదరింగ్స్ని జోనల్ –ఇన్–చార్జ్ గారు నిర్వహించారు. సుమారు 30 మంది అభ్యాసులు ముత్తూర్ సెంటర్ నుండి, మరికొంత అభ్యాసులు కంగేయం సెంటర్ నుండి హాజరయ్యారు. సత్సంగము అయిన తరువాత , "సహజ మార్గ గురుపరంపర, సంస్థ లక్ష్యము, ఆచరణ పద్ధతి, లక్ష్యము " మరియు "సహజ మార్గము యొక్క ఆవశ్యకత" అనే అంశములపై పలువురు ప్రసంగించారు.

### మణి నగర్ ( అహ్మదాబాద్, గుజరాత్ ) వద్ద ఆదివారపు సత్సంగము

అహ్మదాబాద్, కకరియ లేక్ వద్ద ఉన్న సిటి సెంటర్ మణినగర్ లో, ఆదివారపు సత్సంగము నిర్వహించుకొనుటకు గురువర్యులు అనుమతి ఇచ్చియున్నారు. నగరంలో నివిసిస్తున్న అభ్యాసులకు ఇది నగర మధ్యమున ఉండి, సులువుగా చేరుకొను ప్రదేశము. అరపై మందికి పైగా అభ్యాసులు ఆగష్ట్ మూడవ తారీఖున మొదటిసారిగా నిర్వహించిన ఆదివారపు సత్సంగములో పాల్గొనగా, ఇరవై శాతం మంది పలు కారణముల వలన, సత్సంగమునకు హాజరు కాలేకపోయారు. ఆదివారం ఆశ్రమానికి రాలేకపోతున్న అభ్యాసులందరికీ ఇది సౌకర్యంగా ఉండగలదని భావిస్తున్నారు.

### స్పోర్ట్స్ డే, అహ్మదాబాదు, గుజరాత్

అహ్మదాబాదు లోని అదలజ్ యోగాశ్రమములో, ఆగస్ట్ పదహైదవ తారీఖున, స్వాతంత్ర దినోత్సవం తో పాటుగా, స్పోర్ట్స్డే కూడా నిర్వహించబడినది. ఈ కార్యక్రమమునకు అభ్యాసులందరు ఆహ్వానితులై ప్రతి ఒక్కరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం 7:30 కు జరిగిన సత్సంగముతో కార్యక్రమము మొదలైనది. ఉపహారనంతరము , ఉదయం 9:30కు జాతీయ పతాకము ఎగురవేయబడినది. ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నము ఒంటిగంట వరకు, క్రీడా కార్యక్రమములు, తరువాత మధ్యాహ్న భోజనములు నిర్వహించబడ్డాయి. మ్యూజికల్ చైర్స్, కారమ్స్, టేబుల్ టెన్నిస్, స్కిప్పింగ్, ఒన్–మినిట్ గేమ్, డెస్టినేషన్స్ ను చూపించు ఆట, లెమన్ మరియు స్పూన్, సాక్ రేస్, మరియు కపుల్ రేస్ అనే ఆటలు నిర్వహించబడ్డాయి. అభ్యాసులందరూ ఈ కార్యక్రమములను పూర్తిగా ఆనందించారు.



వారణాసి


అహ్మదాబాద్

### యావత్ భారత దేశంలో వ్యాస రచన పోటీల కార్యక్రమము – 2014, వారణాసి, ఉత్తర ప్రదేశ్ లో నిర్వహించబడిన వర్క్ షాప్

వాలంటీర్లకు కార్యక్రమపు సూచనలను మరియు మార్గదర్శక సూత్రములను తెలియజెప్పుట మరియు అలవాటు చేయుట ముఖ్య ఉద్దేశ్యముగా, జులై ఐదవ తారీఖున జోనల్ లెవెల్ (12 ఆ జోన్ ) లో ఒక వర్క్ షాప్ నిర్వహించబడినది. ఈ వర్క్ షాప్ లో 23 సెంటర్ను, జోన్ లోని శాటిలైట్ సెంటర్ల నుండి వచ్చిన 60 మంది వాలంటీర్లు పాల్గొన్నారు. కార్యక్రమపు చివరి దశలో అందరికీ మెటీరియల్స్ పంచబడ్డాయి.

### లాల్పానియా, ఝార్ఖండ్

ధ్యానము అనే అంశంపై, జులై ఆరవతేదీనాడు జి.ఐ.టి.పి కార్యక్రమము నిర్వహించబడినది. దీనిలో 22 మంది అభ్యాసీలు హాజరయ్యారు. ప్రభావవంతమైన ఈ కార్యక్రమములో పాల్గొన్న వారందరికీ చాలా విషయములు నేర్చుకొనే అవకాశము కలిగినది. ఈ కార్యక్రమము గురువుగారందిచిన ఒక బహుమతి లా అందరూ భావించారు. అభ్యాసులందిరిలో సోదర భావం అభివృద్ధి చెందినది.


లాల్పానియా

## మిషన్ గురించి అందరికీ తెలియజేయడం

### షోలవందన్, తమిళ నాడు



జోనల్–ఇన్–చార్జ్ (జోన్ TN-2D ) సోదరులు రామనాధన్ మరియు ఇద్దరి ప్రశిక్షకులు ఆధ్వర్యంలో, జులై 30, 2014 నాడు , షోలవందన్ సెంటర్ లో ఒక ఓపెన్ హౌస్ మీటింగ్ కార్యక్రమము నిర్వహించబడినది. అభ్యాసులు మరియు క్రొత్తగా విచ్చేసిన వారితో కలిపి సుమారు యాభై మంది ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. "సాధన యొక్క పరిచయము" మరియు "పురాతన కాలంలో సాధన యొక్క మూలములు" అనే అంశములతో ఈ కార్యక్రమము ప్రారంభించబడినది. క్రొత్తగా వచ్చిన వారు సహజ మార్గమును గూర్చి ఎక్కువగా తెలుసుకోవాలని ఆసక్తిని వ్యక్తపరిచేటట్లుగా, అర్ధవంతముగా జరిగిన ఈ సంభాషణా కార్యక్రమములో అందరూ ఉత్సాహముగా పాల్గొన్నారు.

### ప్రభుత్వ కోశాధికార కార్యాలయము, అహ్మదాబాద్, గుజరాత్ లో నిర్వహించిన సెమినార్



ప్రభుత్వ కోశాధికార కార్యాలయములో పనిచేస్తున్న ఉద్యోగులకు మన మిషన్ ను గూర్చి తెలియజెప్పుటకు, ఒక ప్రత్యేక కార్యక్రమము రూపొందించబడినది. సోదరులు జిగ్నేష్ ఉపన్యసించుటకు 30 నిమిషముల వ్యవధిని కేటాయించడమైనది. కోశాధికార విభాగపు అధిపతి నుండి కావలిసిన అనుమతిని పొందిన తరువాత, తనకు కేటాయించిన వ్యవధిలో , మన మిషన్ ను గూర్చి సమగ్రమైన విషయ విశిదీకరణను మరియు మిషన్ ప్రభావమును సోదరులు అందించారు. మిషన్‌లో చేరుటకు మరియు ఇటువంటి కార్యక్రమములను నిర్వహించుటకు , చాలా మంది ఆసక్తిని చూపించారు.

### మంగుళూర్, కర్నాటక



బెసెంట్ ఫస్ట్ గ్రేడ్ ఇవెనింగ్ కాలేజ్, మంగుళూర్ నందు, ఆ కాలేజ్ కు చెందిన తొంభై మంది విధ్యార్ధులు, ఐదుగురు శిక్షణా సభ్యులకు, సోమవారం ఆగష్ట్ పదకొండవ వ తారీఖున ఒక ఓపెన్ హౌస్ కార్యక్రమము నిర్వహించబడినది. "ఆధ్యాత్మికత యొక్క ఆవశ్యకత" మరియు "సహజ వ మార్గపు ఏకైక అంశములు" అనే విషయములు వివరించబడినవి. పదకొండు మంది విధ్యార్ధులు, ఒక ప్రొఫెసర్ సహజమార్గములో చేరుటకు ఆసక్తి కనబరిచినారు. కాలేజ్ ప్రాంగణంలో వ్యక్తిగతమైన సిట్టింగులు ఇవ్వడానికి వీలుగా సదుపాయములు కల్పించబడినవి.

## కుమ్మరికుంట, తెలంగాణ లో క్రొత్త సెంటర్



కరీంనగర్ జిల్లా లోని మారుమూల ప్రదేశము కుమ్మరికుంటలో, ఒక క్రొత్త సెంటర్ ఉన్నది. సత్సంగములు మరియు వ్యక్తిగత సిట్టింగులు హాజరగుటకు 1992 వ సంవత్సరము నుండి, నలుగురు అభ్యాసులు ఈ గ్రామము నుండి, దగ్గరలో ఉన్న పెద్దపల్లి సెంటర్ కు ప్రయాణము చేస్తూ ఉన్నారు. జోనల్ –ఇన్–చార్జ్ (జోన్ 10) సోదరులు మధు కొత్తపల్లి, ఈ మార్చ్ పెద్దపల్లి సెంటర్ కు విచ్చేసిన సమయంలో, కుమ్మరికుంట నుండి వచ్చిన అభ్యాసులను కలుసుకొని, కుమ్మరికుంటలో క్రొత్త సెంటర్ యొక్క ఆవశ్యకతను అర్ధం చేసుకొన్నారు. ఫలితంగా ఆదివారపు సత్సంగములు నిర్వహించుటకు అనుమతి లభించినది. జోనల్–ఇన్–చార్జ్ మరియు అతని బృందము , ఆగష్ట్ తొమ్మిదవ తారీఖున నిర్వహించిన పర్యటనలో, కుమ్మరికుంట సెంటర్ లో, ఐదు నెలల వ్యవధి లో, అభ్యాసుల సంఖ్య ఇరపై నాలుగుకు చేరడం ప్రోత్సాహదాయకమైనది. కుమ్మరికుంట సెంటర్ లో వాతావరణం ఆధ్యాత్మిక అభిలాష తో సూక్ష్మమైనది గా ఉందని, బృందము పేర్కొన్నది.

# హుబ్లి ఆశ్రమము, కర్ణాటక

కాంతి కేంద్రములు










ఉత్తర కర్ణాటక లో ఉన్న హుబ్లి పట్టణము , అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణములలో ఒకటి. ఇది రోడ్డు, రైలు, జాతీయ విమాన మార్గములకు సరియైన అనుసంధానములో ఉన్న నగరము. హుబ్లికి జంట నగరమైన ధార్వాడ్ పట్టణము, ఇరవై కిలోమీటర్ల దూరంలో ఉండి, జిల్లా ముఖ్య పట్టణంగా ఉన్నది.

1997లో, అప్పటి జనరల్ సెక్రటరీ అయిన సర్నాద్‌గారి ప్రయత్నం తో, ఇద్దరు అభ్యాసులతో హుబ్లి సెంటర్ ప్రారంభింపబడినది. సెంటర్‌కు స్వంత ఆశ్రమము ఏర్పాటు అయ్యేవరకు, సత్సంగములు సోదరులు పవాస్కర్ గారి ఇంట్లో జరుగుతూ, తరువాత మహిళా విద్యాపీఠ్ మరియు బ్యాంకర్స్ క్లబ్‌లలో నిర్వహించబడుతూ ఉండేవి. ఆ కాలంలో సుమారు యాభై మంది అభ్యాసీలు ఉండేవారు.

హుబ్లి ఆశ్రమ స్థలం రిజిస్ట్రేషన్ చేయడానికి గురువర్యులు ఏప్రిల్ ఐదు 2002 న హుబ్లికి విచ్చేసారు. ఆయన రైలులో వచ్చి, ఈ ప్రాంతములో సహజమార్గపు వెలుగులు విస్తరించడానికి ఈ సెంటరు కు ఒక స్వంత ఆశ్రమము ఉండాలని దీవించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ, "మనం ప్రతిసారి, మన సమర్థ గురువర్యులైన బాబూజీ మహరాజ్ గారికి క్రొత్త స్థలమును అంకితము ఇవ్వడంలో ఒక నిర్ధిష్టమైన అంతర్లీనమైన ఆనందం ఉంటుంది. ఒక కుటుంబంలో ఒక శిశువు జన్మించడం లాంటిదిది. ప్రతీ ఆశ్రమము సమర్థ గురువర్యుల పరంధామము, అందు ఆయన ఉనికిని మనము అనుభూతి చెంది, ఆ అనుభూతి వలన ఆ నిరంతర కాంతిని సజీవం చేసి, నిరంతరం అందుబాటులో ఉండేటట్లు చేసుకొనగలము" అని పేర్కొన్నారు.

జాతీయ విమానాశ్రయము నుంచి, బస్ స్టేషన్ నుంచి ఆశ్రమము రెండున్నర కిలో మీటర్ల దూరంలో ఉంది. పదకొండు సెంట్ల స్థలములో, పద్నాలుగు వందల చదరపు అడుగుల వైశాల్యములో, ధ్యాన మందిరము నిర్మించబడినది. 150 మంది అభ్యాసులు కూర్చొనాడానికి వీలుగా ఉన్న ఈ ధ్యానమందిరమే కాకుండా, ఒక వంటశాల, భోజన శాల, కార్యాలయము , మరుగుదొడ్లు మరియు స్నానపు గదులు ఉన్నాయి.

ప్రతి సెల, రెండవ ఆదివారము, పూర్తి దిన కార్యక్రమములు జరుపబడతాయి. ఆదివారము సత్సంగములకు సుమారు వందకు పైగా అభ్యాసులు హాజరవుతారు. కర్ణాటక రాష్ట్రమునకు సంబందించిన కొన్ని శిక్షణా కార్యక్రమములు ఈ సెంటర్ నందు నిర్వహించబడతాయి. అధ్యాపకులకు వి.బి.ఎస్.సి శిక్షణా తరగతులు, అధ్యాపకులను తయారు చేయు కార్యక్రమములు మరియు పబ్లికేషన్ వర్క్‌షాప్‌లు, ఈ కార్యక్రమములలో కొన్ని. అభ్యాసుల శిక్షణా కార్యక్రమములు, వ్యాస రచనకు సహాయపడడము, మిషన్ పబ్లికేషన్స్ మరియు ఐడెంటిటీ కార్డులను సబ్–సెంటర్లకు డిస్ట్రిబ్యూట్ చేయడం వంటి ఇతర కార్యక్రమములు సెంటరులో జరుగుతూ ఉంటాయి.

ఈ ఆశ్రమము ఏర్పడిన తరువాత నవనగర్, నవల్గుండ్ మరియు కైగ అనే మూడు ఆశ్రమములు అభివృద్ధి చెందబడినవి. హోమ్ గ్యాధరింగ్స్, ఓపెన్ హౌస్, మరియు అభ్యాసుల శిక్షణా కార్యక్రమములు, దగ్గరగా ఉన్న ప్రాంతములలో క్రమబద్ధముగా నిర్వహించబడతాయి.

భవిష్యత్తును దృష్టి లో ఉంచుకొని, పద్నాలుగు ఎకరముల స్థలమును కొని, అందులో ఐదు ఎకరములను ఆశ్రమమునకు, తొమ్మిది ఎకరములను అభ్యాసుల కాలనీ కి కేటాయించడమైనది. ఈ క్రొత్త స్థలము, ప్రస్తుతము ఉన్న ఆశ్రమము నకు పన్నెండు కిలో మీటర్ల దూరంలో ఉన్నది. జాయింట్ సెక్రటరి ఎ.పి.దుర్రై ఇటీవల కాలం లో చేసిన పర్యటనలో ఆశ్రమమునకు దగ్గరగా నిర్మాణములను, అభ్యాసుల సమూహమును అభివృద్ధి చేయాలని అభ్యాసులతో, కార్యాచరణ సభ్యులతో అయిన సంభాషణలలో వ్యక్తపరచినారు.



To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org

© 2014 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.